

# నువ్వూ ఆడదానివే

అడపా రామకృష్ణ

'ఏమండీ. మీపేరేమిటండీ ?'

దాని వెనకాల ఓ చిన్న చిలిపి చిరు నవ్వు.

'షటాప్'

'ఎందుకండీ అంత కోపం ?'

యిదిగో మళ్ళీ చెప్తున్నాను మరో సారిలా అల్లరిచేశావా ప్రిన్సిపాల్‌కు రిపోర్టిచ్చి టి. సీ. యిప్పిస్తాను జాగ్రత్త.

'ఏం ! బెదిరిస్తున్నావా ! నీ బాబు కిచ్చుకో, నాకేం భయంలేదు నువ్వూ ఒక ఆడపిల్లవే. జ్ఞాపకముంచుకో,' అంటూ కోపంగా సిగరెట్ పీక కాలిక్రింద్రాసి అక్కడ్నించి నిష్క్రమించాడు, డ్రామాలో సీనులా. దూరంగా మరికొంతమంది స్టూడెంట్స్ వెకిలినవ్వులు, వెర్రిచేష్టలు.

అనితకు కళ్ళు నీళ్ళు తిరిగాయి. 'ఆడదంటే ఎంత బలహీనత, ఎప్పుడూ ఏడిపించటానికే ప్రయత్నిస్తారు 'స్టూపిడ్స్'. తలెత్తుకు తిరిగితే రుద్రమూర్తిరా అంటారు. మామూలుగావుంటే ఎంత గర్వపోతు అంటూ కామెంట్స్ వదుల్తారు. ఈ మగవాళ్ళంతా యింతేగాబోలు. వాళ్ళ ఆనందంకోసం కోర్కెల్ని నెరవేర్చుకోవటానికి శోమతో ఆడతారు, ఆడిస్తారు. ఛీ! ఛీ!—

మనసంతా వికలమై, దిగులుగా బస్ స్టాండులో నిలవలేక నిల్చొంది. ఆలోచనలు ఉండిఉండి తలెత్తుతున్నాయి.

ఇంటిదగ్గర అన్నయ్యకు వేసంటే అమాయ ఏర్పడింది. అమ్మా నాన్నకు, అసహ్యం అయినా కన్నకూతుర్ని గమక అభిమానం చంపుకోలేరు. కొంతమంది స్నేహితులకు కోపం. అసలు నేనేం చేశానని వస్నిలా చంపుకుతింటున్నారు, 'నేనూ ఆడదాన్నే' అన్న ముక్క ఎంత తూచి తూచి అన్నాడతడు. అందుకే ఈ అగచాట్లు, అవమానాలు.

అనిత హైస్కూలు చదువు ముగించి పట్నంలో కాలేజీ చదువుకు అక్కయ్య యింటికి వచ్చింది. ఇక్కడున్నా ప్రశాంతంగా వుంటుందని హాయిగా చదువు సాగించవచ్చునని భ్రమపడింది. కాని వచ్చిన దగ్గరనుండి బావగారి కళ్ళల్లో ఆ పక్కింటి అబ్బాయిమీద, అనితమీద వుంటున్నాయని అనుమానం తలెత్తింది. అంతర్గతంగా యేదో ఊహించుకుంటున్నారని పసి

# నువ్వూ ఆడదానివే

గట్టింది కూడా, ఆయన మనస్తత్వం తెలుసుకోలేనంతటి తెలివితక్కువది కాదు. తనమీద కోపంతో నాన్న బావగారితో ఏదో చెప్పారు. లేకపోతే అనుక్షణం నా నడవడికను పరిశీలిస్తూ ఎత్తిపొడుపులతో జాగ్రత్త అంటూ హెచ్చరించవలసిన అవసరం ఏముంది. వయసులోనున్న ఆడపిల్లకు అంతటి స్వల్పమైన లోకజ్ఞానం వుండదా?

గతం ముందుకు రాసాగింది. ఆలోచనల్ని గతాన్ని తవ్వసాగాయి.

మబ్బులుకమ్మిన హృదయంలో గాలివాన చెలరేగుతోంది.

అవి స్కూలుఫైనల్ చదివే రోజులు, ఓ రోజు హైస్కూలునుండి ఇంటికి వస్తున్నాను, ఆ రోజేకాదు ప్రతిరోజూ నేనో అబ్బాయికి దురదృష్టవశాత్తు ఎదురయ్యేదాన్ని. మొదటిరోజుల్లో మామూలుగానే వుండేవాడు. రాను రాను వ్యవహారం ముదిరింది. ఒక్కొక్కప్పుడు ధైర్యం చిక్కబట్టుకొని నవ్వేవాడు. అర్థం పర్థం లేని నవ్వు. అంతరంగంలో అసూయ ద్వేషాలు రగిల్చే విషపునవ్వులా వుండేది. అది మొదలు ప్రతిదినం నాకోసం బీట్స్ కొడుతుండేవాడు. నేనంటే యేదో యిష్టమైనవాడిలా ముక్కు మొహం పెద్దవి చేసుకొని చూచేవాడు, అదను దొరికితే మాట్లాడదామని ప్రయత్నించేవాడు, నన్నుచూచి బెదురుతుండేవాడు మరి. ఓ రోజు మళ్ళీ ఎదురుపడగానే నా అడుగులో అడుగు వేయటం మొదలెట్టాడు. నాకు గొప్ప చిరాకెత్తింది. అసహ్యం కల్గింది. ఏమిటి నన్నింత లోకువ చేస్తున్నాడనిపించింది. చెంప చెళ్ళుమనిపిస్తే బావుండేదనుకున్నా కాని ఏదో బలహీనత, భయం నన్ను వెనక్కు లాగివేసాయి. అకస్మాత్తుగా అటు వైపునుంచి వస్తున్న అన్నయ్య కంటపడ్డాం. చూచీ చూడనట్లు సైకిలుమీద పక్కనించే పోయాడన్నయ్య, అప్పుడే అనుకున్నాను సిప్పారగులుతుందని. అదే నిజమైంది.

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. చెప్పలేనంత నీరసం నిలువునా కాల్చివేసింది. నేనెంత మంచిగా నీతిగా బ్రతకాలనుకున్నా ఈ పరిస్థితులే నన్నెంతో చెడుగా రూపొందించసాగాయి. ఏంచేయడం?

ఇంట్లో అన్నయ్య అంతా నాగురించి నిక్కచ్చిగా చెప్పాడు. ఏ పాపం పుణ్యం యెరుగని నాపై వీళ్ళందరికీ యెందుకింత ద్వేషం. ఎందుకీ కష్టాలు కావేషాలు అని అనిపించింది నాన్న ద్వేషపూరితమైన మాటలు విన్నాక. అమ్మకు నేనంటే అదోరకమైన చిన్నచూపు కలిగింది. నాకు పెళ్ళిచేసెయ్యాలని పట్టుపట్టింది. మునుపటిలా నాన్నగారు నన్ను అమ్మా అంటూ ఆదరణతో ఆప్యాయంగా పిలవటం లేదు. ప్రతి పిలుపులోను అయిష్టతే కనిపించసాగింది. అమ్మ నన్ను యే సాయం కోరకుండానే తనపనులు తాను చేసుకుపోతుంది.


ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడే అన్నయ్య అకస్మాత్తుగా ప్రతి విషయానికి కోపం తెచ్చుకుంటూ కసురుకుంటున్నాడు. ఏమిటి నేనుచేసిన నేరమేమిటి? వీళ్ళంతా నన్నెందుకిలా చిత్రవధ చేస్తున్నారు. లేత హృదయంలో ఆరని చిచ్చు రేపుతున్నారు.

అక్కయ్య పెళ్ళిచేసుకొని దూరంగా వెళ్ళింది. నన్ను పెద్దచదువులు చదివిస్తానని నాన్నగారి మాటకే ఎదురుచెప్పిన అమ్మ ఇప్పుడు పెళ్ళి అంటూ పట్టుపట్టింది. కుమిలి కుమిలి ఏడ్చింది అనిత. తలగడాలు తడిసినా తనలోనే భ్రమపడ్డవాళ్ళని చూచి ఏమనుకోవాలి? అనుకుంది.

అక్కయ్య పెళ్ళికే సగం తెచ్చిన అప్పులు తీర్చలేదు. ఆనాడు ఇంకా చిన్న చిన్న దెబ్బలునుంచి తేరుకోనిదే మళ్ళీ నా పెళ్ళి తలపెట్టడమేమిటి? ఈ ధనగోష్టి కన్నా పంచపరు ప్రతిష్ఠలే ముఖ్యమని అమ్మ ఆత్మవిశ్వాసం. అసలు నేనంత అప్రతిష్ఠగా విశృంఖలంగా ప్రవర్తిస్తున్నానా! ఆడదంటే అందరికీ ఎందుకంత అలుసు. ఎవడో తుంటరివెధవ నీతి నియమాలు లేని పనిచేస్తే అసభ్యంగా ఆడదానికే మచ్చ తెచ్చి బలికావటం? ఇదెక్కడి న్యాయం. ఈ సంఘపు కట్టుబాట్లు నేనా? ఆడదానికిచ్చే గౌరవం మర్యాద యింతేనా?

గుండెల్లో నరాలు తిరుగుతున్నాయి. ఆలోచనలకు హద్దు పద్దూ లేకుండా పోతుంది. తన జీవితాన్ని చురకత్తులతో కోస్తున్న సంఘంపై తిరుగుబాటు కలుగుతోంది.

పరీక్షలైపోయాయి. ఒకరోజు సుశీల తన ఇంటికిరమ్మని మరీమరీ బతిమాలింది దాని బలవంతాన ఓరోజు సాయంత్రం చక్కగా తయారై వెళ్ళాను. సుశీల మేడమీద నా గురించే నిరీక్షిస్తున్నట్లు నిల్చొని



చూస్తోంది.

తలుపు దగ్గరకు చేరగానే ఏవో మగ గొంతుకలు వినిపించాయి. అందులో ఒకరిది అన్నయ్యదేనని తేలికగా పసికట్టింది. మాటలు కొంచెం దగ్గరగానే వినిపించ సాగాయి. అన్నయ్యతో అంటున్నాడతను, ఒరేయ్ ఆ అమ్మాయి చాలా నాజూగ్గా వుంటుందిరా! మా సిస్టర్‌తోనే తిరుగు తుంటుంది. ఒకమారు మా ఇంటికికూడా వచ్చింది. మా సిస్టర్ ఆమెతో అన్నీ చెప్పేవుంటుందిలే!' అంటూంటే మా అన్నయ్య గొంతుక అందుకుంది: 'కొంపదీసి నా 'సంధ్య' కాదు కదా! ఇద్దరూ పకపకా నవ్వులు. నాకప్పుడనిపించింది అన్నయ్యలో నున్న ఔదార్యం.

ఈ మగవాళ్ళలోనున్న కుటిలత్వం ఇప్పుడర్థమవుతోంది. రోజూ నా వెంట బడే ఆ వెధవ మగవాడే! మా అన్నయ్య మగవాడే, నాన్న మగవాడే! నాన్న చెప్పు చేతల్లో నడిచే అమ్మదీ మగబుద్దే! వీళ్ళంతా మగవాళ్ళే! ఛీ! ఛీ! అనుకుంది.

అంతలో సుశీల వచ్చి తలుపు తీసింది. కాని లోపలకు వెళ్ళాలనిపించలేదు. అంతే కాదు. యేదో భయంకూడా వేసింది. మనస్సుకు అస్థిరత ఏర్పడింది. 'తల నొప్పిగా వుందే మళ్ళీ ఓమారొస్తాను,' అని బతిమాలబోయింది సుశీలను. అంత లోనే ఆ మగరాయుళ్ళిద్దరూ బయటకు రావడం, నన్ను సీరియస్‌గా చూడ్డం మళ్ళీ ఇద్దరూ లోపలకు వెళ్ళి గుసగుస లాడ్డం అన్నీ ఒక క్షణాన గడిచాయి.

మళ్ళీ ప్రళయం వస్తోంది. తనని తప్పకుండా దహించి తీరుతుంది. అయ్యో భగవాన్ నాకెప్పుడూ చెడే ఎదురౌతోం దేమిటి? నేనేం పాపం చేసుకున్నానో! శాంతి సౌఖ్యం అనేది నాకు వ్రాసిపెట్ట లేదేమో! అని ఏడ్చింది. ఏమీ అర్థం కాని సుశీల నివ్వెరపోయింది.

అన్నయ్య ఇంటికొచ్చి త్రాచుపాములా లేచాడు. 'సిగ్గూ లజ్జా వుండక్కర్లేదూ! నేనేదో అనుకున్నాను అలా అంతమందీ నీ గురించి చెప్పుకోవటం ఏదో గొప్ప అను కుంటున్నావా. అప్పుడేదో అయిపోయింది. దార్లో పడ్డావు బుద్ధొచ్చింది అనుకుంటే మళ్ళీ ఆ సుశీల ఇంటికెందుకెళ్ళావ్' ఏమీ ఎరగనిదానిలా మొఖం పెట్టుకున్నావు. నేనున్నానని'... 'అన్నయ్యా!' అంతవరకు ఓర్పుతో సహించి గట్టిగా అరిచింది.

బోరున ఏడవటంతప్ప ఏమీ చేయ లేని అశక్తురాలైంది. ఎదిరించలేదు. అందుకనే స్త్రీకి భగవంతుడు కన్నీళ్ళను ప్రసాదించాడేమో!

స్త్రీగా జన్మించినందుకు ఎన్ని అవ వాదులైనా ఎంతటి అపనిందలైనా భరిం చాలి గాబోలు.

అన్నయ్య మగవాడు, ఏంచేసినా చెల్లు తుంది. అదే సట్టుదల. అయినా నేను స్త్రీగా బలహీనమైనదాన్నే కావొచ్చు. అంతరూ లోని [illegible] చూసేవా? తప్పు చెప్పి [illegible] తలవంచుకు తిరాలా! ప్రతితి చూపించే టంత అతి తెలివి దానిలోనున్న అంతర్యాన్ని తరచి చూడటానికెందుకు ప్రయత్నిం చరు ?

అన్నయ్య చేష్టలను తను విర్భయంగా చూపించలేదు. వాడేం చేస్తున్నాడన్నది ఎవరైనా ఆలోచిస్తున్నారా! ఆలోచించరు అనవసరం.

అన్నయ్యతో తిరిగే 'సంధ్య' నాలాంటి ఓ అన్నయ్యకు చెల్లెలుకాదా!


# సుఖం కావాలంటే?

మీ తీరిక కాలంలో సుఖ సంతోషాలకు "తెలుసుకోదగ్గవి" అనే పుస్తకం చదవండి. అందులో మిమ్ము మైమరపించే ప్రేమగాథలు, నవ్వించే వింతలు, హాస్యాలు మహాత్ముల జీవిత చరిత్రలు, పెద్దల జీవిత అనుభవాలు, ఆశ్చర్యాన్ని కలక్టేపాన్ని యిచ్చే అద్భుతాలు, నవీన ఆరోగ్య సాధనలు, విచిత్ర ప్రేమగాథలు, జీవిత విజయమార్గాలు, వివాహ సమస్యలు, తెలివి సమాధానాలు, అద్భుత మానసిక శక్తులు, దివ్య సందేశాలు, ప్రపంచ ఘోరాలు, విషాదాలు, నవీన ఆత్మ పరిశోధనలు, మిత్రులను నవ్వించటానికి పనికొచ్చేవి, మానసిక బాధలు పోగొట్టుకొనే మార్గాలు, ఇంకా మీ కెన్నో విధాల ఆనందానిచ్చే అనేక వందల విషయాలందున్నాయి. వెల రూ. 5/– పోస్టు ఖర్చు లుచితం. మీ సుఖానికి తప్పక చదవండి. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే మీకొక పుస్తకం వి. పి. పోస్టుద్వారా పంపబడును.

SWASTIK






మీ చర్మమును పూర్తిగ సంరక్షించుకొనుటకు... సాధారణముగు చర్మవ్యాధులన్నింటిని తొలగించుటకు

'మేలైనది ... సాటిలేనిది

బెంగాల్ కెమికల్స్

సల్ఫర్ సోప్

కాస్మటిక్ డివిజన్

బెంగాల్ కెమికల్

కలకత్తా – బొంబాయి – కాన్పూరు ఢిల్లీ – మద్రాసు

# ఆంధ్రసచిత్రవారపత్రిక

## 1969 దీపావళి కథల పోటీ

ఎప్పటివలెనే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించబోతున్నదని తెలపడానికి సంతోషిస్తున్నాము. రచయితలందరూ ఎప్పటి వలెనే మాకు సహకరించి ఈ పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

**మొదటి బహుమతి రు. 2300**

**రెండవ బహుమతి రు. 1600**

**మూడవ బహుమతి రు. 550**

### నిబంధనలు

1. కథ ఇంతకుముందు అచ్చుకాని స్వంత రచనలై ఉండాలి. ప్రతి కథతోనూ కథ ... స్వంత రచనేను, దేనికీ అనువాదం కాని, అనుసరణ కాని కాదని హామీ రాసి పంపాలి. ... కాగితం రెండు వైపులా కాకుండా కథ ప్రాత్రప్రతి మీదనే రాసి ఉండాలి.

2. కథ తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. ప్రాత్రప్రతి మీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయితపేరు పూర్తి చిరునామా కూడా ప్రాత్రప్రతి మీద స్పష్టంగా రాయాలి. రచన 12 ఠావులు (ఎక్సర్సైజు నోట్ బుక్ పేజీకి రెండు పుటలు) పేజీలు మించరాదు.

4. కవరు మీద 'దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు ... ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1'కి పంపాలి.

5. పోటీ గడువు తేది 30—8—69. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచికగా' వెలువడే 7—11—69 తేదీ గల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.

7. పోటీ తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపడానికి వీలులేదు.

8. ప్రాత్రప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడానికి సాధ్యం కాదు. పోటీలో పాల్గొనేవారు తమ రచనలతో తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామాగల కవర్లు పంప నవసరం లేదు.

9. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము.


## నువ్వూ ఆడదానివే

అయినా నేనెవరితోను తిరిగాను గనుక. నన్ను నేను రంపపుకోత పెట్టుకోవటానికి. పిల్లలంతా యెవరు. పిల్లలకేం పట్టింది అన్యాయంగా నన్ను రచ్చకీడ్చడానికి.

ఎలాగున్నైనా అన్నయ్య కళ్ళు తెరిపించా లనుకుంది. కాని ఎన్నిరోజులు గడిచినా ఏమీ చేయలేక పోయింది. ఆ రోజు 'నువ్వూ ఆడదానివే' అన్న ముక్కలు చెవుల్లో గింగురు మంటున్నాయి.

అదృష్టవశాత్తు పరీక్షలు ఫైనలు పాసవటంతో మళ్ళీ అక్కయ్య ప్రోద్బలంతో తనదగ్గరనే వుంచుకొని చదివించ సాగింది.

నాన్నగారు నిన్ను నీ కంటె చూడమన్నా రని మా బావతో చెప్పారట. అని మాటల మధ్య అక్కయ్య నా కన్నారంది. నాన్నకు నా పైన గల ఆపేక్షే యింకా నల్లారలేదనిపించింది. అందరిలో వేడుగా నిలబడి జీవితంలో సాధించే సార్థకత యేమిటి? అయినా నాకేను అదే ఈ స్త్రీలోనున్న బలహీనతయేమో ! అదే అనుక్షణం నా మానవత్వాన్ని విలువనా కాల్చేస్తోంది మంచికి మరణశాసనం వ్రాస్తోంది.

నాగరికత పెరుగుతున్నకొలది సంస్కారం నశిస్తుందేమోననిపిస్తుంది.

మరునటిదినం మళ్ళీ ఇక్కడ మామూలు, కాలేజీకి వెళ్ళేటప్పుడు బావగారు బస్సు వరకూ రావటం.

పక్కింటబ్బాయి నల్ల కళ్ళద్దాలు పెట్టుకొని నల్లటి మొఖంలోనుంచి తెల్లటి నవ్వులో చూట్టం, వెనకాలనుంచి బ్లాక్యార్ఢ్లాంటి అక్కయ్య కళ్ళు, కాలేజీలో వెనకాల మగరాయుళ్ల వెర్రి కామెంట్స్

ఏమీ అనలేని చేయలేని బలహీనత పిరికితనం పాపం అనితది.

ఆ క్లాస్‌మెట్ మాటలు అనుక్షణం ములుకుల్లా గుచ్చుకుంటున్నాయి. గింగురు మంటూ హృదయాంతరంగాల్లో ప్రతి ధ్వనిస్తున్నాయి. 'నువ్వూ ఆడదానివే' అంటూ!